
గురువులు

సాయి బాబా

హృదయంలో సాయి


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

మూలం : శ్రీహరి సీతారాం దీక్షిత్
(కాకాసాహెబ్‌దీక్షిత్)

విరచిత గురుదిన పారాయణ గ్రంథం

హృదయంలో సాయి

(నీ మనసుకు – హాయి..)

రచన: ఫణిదెపు వెంకటాచార్యులు
పరిష్కర్త : డా. ఆదిపూడి వేంకటశివసాయిరామ్



ప్రకాశకులు : ☎ 246 2565
మోహన్
ఆధ్యాత్మికగ్రంథనిలయం
కోటగుమ్మం, రాజమహేంద్రవరము.
కాపీరైట్ 2011 వెల : 12-00

హృదయంలో శ్రీ సాయి - నాంది ప్రస్తావన

జీవికి జీవమున్నదని తెలిపేది హృదయం. జీవి జీవించ డానికి అతిముఖ్యసాధనం హృదయం. అది లేనిదే జీవంలేదు. మనుగడలేదు, చలనంలేదు. అప్పుడది ఉత్తహస్థిపంజరమే? జీవులన్నిటిలోను మానవ జన్మ అత్యుత్తమ మయినది. అందుకే ఈ మానవ జన్మ దొరకడం దుర్లభమని బుధులు పేర్కొన్నారు. ఎన్ని జన్మల పుణ్యమో ఈ జన్మకు మూలం. మానవుని మించిన మహనీయుడు లేడంటారు. ముల్లోకాలలో మానవుడు గొప్పప్రాణి అన్నాయి వేదాలు. "జంతునాం నరజన్మ దుర్లభం" అన్నారు మహర్షులు. మానవ జన్మయొక్క విశిష్ఠతను, వారి ధన్యత్వాన్ని, వ్యక్తిత్వాన్ని గంధర్వులు స్వర్గలోకంలో గానం చేస్తారట. అట్టి వ్యక్తిత్వం దేవతలకు కూడా లేదని విష్ణుపురాణం చెబుతుంది. ఈ జన్మలోనే తరించు తరుణోపాయము గలదు మరియే ఇతర జన్మకు ఈ అవకాశంలేదు అట్టి ఉత్కృష్ఠమైన మానవ జన్మకు ప్రాణం హృదయం.

అట్టి ఉత్తమమయిన పవిత్ర హృదయస్థానంలో సద్గురు సాయిరూపం స్థిరమయితే ఆ జీవికి జీవితంలో ఎలాంటి ఒడుదుడుకులు, లోటుపాట్లు ఇక్కట్లు వుండవు. స్వర్గసుఖాలు, సర్వభోగాలు అంది అనుభవిస్తాడు. మానసిక శారీరక ఆధ్యాత్మిక

తృప్తి చేకూరుతుంది. జీవితం సజావుగా సాగుతుంది. అందుకే నీ హృదయాన్ని నీ జీవితాన్ని ఆయన పాదాలవద్ద నుంచు. గురునామాన్ని, ఆయన రూపాన్ని నీ హృదయ క్షేత్రంలో పవిత్ర పరచుకో. క్షేత్రంలోనాటిన మంచివిత్తనం సమృద్ధిగా ఫలించినట్లు ఆయన రూపం నీమన సులో నాటుకో సత్‌ఫలితాన్ని పొందుతావు. ప్రతివానికి గురుకృప అవసరం "గురుని శిక్షలేని గురుతెట్లు కలుగునో అనుజునికైన వాని యబ్బకైన" అన్నారు వేమన. బ్రహ్మదేవునికైనా వాని తండ్రికైనా గురుబోధలేక పరమాత్మను గుర్తించ గుర్తెలాదొరకుతుంది? పరమాత్మ అవ్యక్తరూపంలో అంతటానిండియున్నాడు. మన ఇంద్రియాలు విషయ వస్తువు లను మాత్రమే గుర్తించగలవు. ప్రత్యేకమేమిలేని పరమాత్మను గుర్తించ జాలదు. అందుకే గురు బోధలు కృప అవసరం. 'గు' అనగా అజ్ఞానం 'రు' అనగా నాశనం చేయునది. పరమాత్ముడు లేడన్న 'నాస్తిక అజ్ఞానాన్ని' తొలగించి ఆస్తికుడన్న పరమాత్మ ఉనికిని తెలుపువాడే గురువు. నీటిలోని కాలుష్యాన్ని చిల్లిగింజ తొలగించినట్లు మనలోని మాలిన్యాలను కల్మషాలను తొలగించి, పరిశుద్ధపరచి, హృదయంలో భగవంతుని తత్వాన్ని నిలపుతాడు గురువు. "భ్రమరకీటక న్యాయంలా" గూటిలో కీటకాన్నుంచి దానిచుట్టూ నాదంచేస్తూ తిరుగుతూ దాన్ని తనరూపంలోకి మార్చుకుంటుంది.

అట్లే గురువు భక్తులను తనమార్గంలోకి మలచుకొంటాడు. అందుకే నీ హృదయాన్ని ఆయనకు అర్పించు. అర్పించడం మనవంతు, ఆదరించడం ఆయనవంతు మన ఆర్తి ననుసరించి, ఆయన ఆదరణ ఉంటుంది.

సమర్పణ అంటే సమర్పించడం! ఎదుటివారికి ఇచ్చేది సమర్పణ అంటారు. నీదంటూ ఏమైనా ఉందా? సమర్పించ డానికి! నీవు పుట్టినపుడు ఏమైనా తెచ్చావా? పుట్టిన తరువాత భగవంతుని ఆదేశానుసారం ప్రకృతినుండి అన్నీపొందావు, ఆ పొందిన వన్నీ నీవికావు సమర్పించడానికి అన్నీ ఆయన నుండి పొందినవే. ఆయనది ఆయనకు ఇచ్చుటకు సంకోచమెందుకు. ఆయనది ఆయనకు సమర్పిస్తే మన బరువు తగ్గుతుంది బాధ్యత తీరుతుంది. విశ్రాంతి దొరుకుతుంది. తరించు తరుణోపాయము తెలుస్తుంది. నీ జన్మ ధన్యమవుతుంది.

ఈ శరీరం జీవం అన్నీ భగవంతుని అనుగ్రహ ప్రసాదమే? ఆయన ఇచ్చిన దేహాన్ని అవయవాలను ఆయనను కీర్తించుటకు, వినియోగించు, చేతులతో పూజించు, నోటితో ఆయనను స్మరించు నేత్రాలతో ఆయన సుందర రూపాన్ని దర్శించి ఆనందించు, నీ సర్వేంద్రియాలు ఆయన సేవకే వినియోగించు, ఆయన విధించిన వేదవిహిత ధర్మములను, కర్మలను విధిగా ఆచరించు,

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంధములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఆయన సేవకే నీతనువును అంకితం చెయ్యి తరుణోపాయం చూపి తరింపజేస్తాడు.

మన తనువు ఆయనసేవకు అంకితం కావాలి, ముందుగా సత్సాంగత్యం అలవరచుకో మహాత్ములను దర్శించు, వారి దర్శన, స్పర్శన భాగ్యంచే మనలోని అలజడి తగ్గుతుంది. వారి బోధనలు విని వానిని ఆచరించితే నీలోని దుర్గుణాలు తొలగుతాయి. అట్టి అవతారపురుషుల దివ్యలీలలు వినడం, చదవడం, గానం చేయ డం, మననంచేయడం ద్వారా నీలోని పాపకర్మలు నశిస్తాయి. మెరుగైన జీవనశైలి అలవడుతుంది. మానవాళికి మోక్షప్రాప్తి దక్కుతుంది.

అట్లుగాక మహాత్ముల పటాలను ఇంటనిలిపి, గుళ్ల గోపు రాలు తిరుగుతూ, కోర్కెలసాధనలకొరకు పూజలు సలిపితే, అది పరిపూర్ణమైన జ్ఞానముకాదు. అందుకే ఆత్మశుద్ధిలేని ఆచారమది యేల! భాండశుద్ధిలేని పాకమేల అన్నాడు వేమన. అలాగే నీ హృదయాన్ని పవిత్ర పరచకుండా పూజలు సలిపితే, శుద్ధిలేని పాత్రలో వంటచేసినట్లే! ఆ చెడ్డ వాసనలు నీ మనసునంటి ఇంకా అపవిత్రం చేస్తాయి. కాని మనసు కల్మష రాహిత్యంకాదు. పవిత్రత చెందరు, అందుకే నిష్కల్మష హృదయంతో ధ్యానించు, సత్పురుషుల సేవచెయ్యి, వారి సేవలో త్వరగా సత్ఫలితాన్ని

పొందుతావు. అట్టి కోవకు చెందినసిద్ధపురుషుడు శ్రీసాయి బాబా! ఈయన మానవ రూపంలో అవతరించిన దైవం. మాన వాళిని ఉద్ధరించుటకు, అవతరించిన అవతారపురుషుడు. అట్టి శ్రీసాయిని స్మరించి తరించండి.

శ్రీసాయి తనభక్తుల ఇంటలేమియున్న శబ్దము పొడ చూపదు అన్నారు. మీభారమును, నాపైవేయండి నేను మోస్తాను అన్నారు. శరణుజొచ్చిన వారి రక్షణ నాకర్తవ్యం అన్నారు. సర్వకార్యములు నా సమాధినుండియే నిర్వహింతునన్నారు. ఎవరి పరిపూర్ణ దృష్టి నాపై నుండునో వారిపై నా కటాక్షముండును, మీరెంత దూరానఉన్నా వారి రక్షణభారమునాపై నుండునన్నారు. అట్టి శ్రీ సాయి నిరంతరం కొలవండి ధ్యానించండి. మీ భక్తి విశ్వాసాలు ఆయనపై నుంచండి, సర్వదా ఆయన లీలలను మననం చేసుకోండి సర్వము ఆయనకు అర్పించు భక్తి భావము ఏర్పడుతుంది. ధ్యానం కలుగుతుంది.

శ్రీసాయి భక్తులను రెండుపైసలు దక్షిణగా అడిగేవారు. అవి డబ్బులుకావు. అంతకంటె విలువైన ఒకటి శ్రద్ధ, (విశ్వాసం, నమ్మకము) రెండవది సబూరి (ధైర్యముతోకూడిన సహనము) సాయిబాబా వారి గురువుగారు కూడ శ్రద్ధ, సబూరి అను ఈ రెండింటినీ దక్షిణగా అడిగినారట. ఆ రెంటిని త్రికరణ శుద్ధిగా,

గురువుగారికి దక్షిణగా అర్పించినారట. వాటితో వారిద్దరిమధ్య గురు శిష్యసంబంధము దృఢమయింది. బాబావారు అప్పటినుండి గురువే సర్వస్వమని నమ్మికొలిచారు. గురువుగారు శిష్యునిపై శిష్యవాత్సల్యము చూపి పరిపూర్ణునిగా తీర్చిదిద్దారు. శ్రద్ధ ప్రతి పనియందు విశ్వాసము నమ్మకముంచి ఆ పనిని త్రికరణశుద్ధిగా నిర్వహిస్తే దానిపూర్తి ప్రతిఫలాన్ని పొందుతాము అనే నమ్మకం విశ్వాసం ఉండాలి. రెండవది సబూరి: ప్రతి పనిలో ప్రతిఫాన్ని పొందేవరకు ఎన్ని అవాంతరాలు ఎదురయినా నిరుత్సాహము నిస్పృహ చెందక ధైర్యంతో ఎదుర్కొనాలి. ఆ పని సాధించాలి. అని బాబా పలుమార్లు చెప్పేవారు. ఈ రెండూ ప్రజల శ్రేయ స్సును కోరేవే? వీనివల్ల ఆపదలు కష్టాలు దరిచేరవు భయభీతులు తొలగుతాయి. ఇదిలేనిదే జీవితం వ్యర్థం అనేవారు. ఎంతటి భాగ్యవంతుడైనా, సర్వశాస్త్రాలు వల్లెవేసిన పండితుడయినా నిజాయితీతో కూడిన సత్ప్రవర్తన లేకపోతే అతని జీవితం వ్యర్థం, ఎవరు హర్షించరు, పామరుని కన్న హీనాతిహీనంగా గుర్తింప బడతాడు. ఈ రెండు విడువకుంటే కీర్తిప్రతిష్ఠలతోపాటు ఆధ్యా త్మిక చింతన ఏర్పడుతుంది.

నాపై నమ్మకము సడలనీకు సడలితే మాయ మిమ్ము వెన్నాడుతుంది. ఆశల వలయంలోకి లాగుతుంది. అప్పుడు మితి

మీరిన ఆశలు వెర్రితలలు వేస్తాయి. ఆ ఆశయసిద్ధికొరకు విజ్ఞా నాన్ని పెంచుకుంటున్నాడు. విజ్ఞానం పెరుగుతుంది. కాని వివేకం విచక్షణ తగ్గుతుంది. చివరకు తాను సాధించిన విజ్ఞానానికి తానే బలి అవుతున్నాడు. మంచిచెడులు మాయకి మాయమై తప్పు ఒప్పుల తేడాతెలియకుండాపోతున్నది. సంపాదనే సాహస మని, అనుభవించడమే ఆదర్శమని పరుగుతీస్తున్న ఈ మానవు నికి నిలకడేది? గమ్యమేది? చేయునదేమిటో? చేరునదెక్కడికో? మురిగిగుంటపై ఈగలుముసిరిన చందాన అశలు తీర్చుకొను టకు పరుగులు తీస్తున్నాడు.

పురుషుడైనవాడు, ధర్మ, అర్థ, కామ, మోక్షాలను చతుర్విధ పురుషార్థములను విధిగా ఆచరించాలి మొదట విద్య, ఉపాధి, సంపాదన, వివాహము, సంసారము, చివరకు ఆధ్యాత్మిక చింత నలో మోక్షసాధన ఈ నాల్గు పురుషార్థాలను క్రమపద్ధతిలో ఆచరిస్తూ ఎదుటిజీవికి ఎట్టిహాని కలుగకుండ, జీవితంగడపాలి.

సాయినామ రూపాలను మరువక హృదయ కుహరంలో దాచుకో, నామాన్ని జపించు ఆయన మహిమలను, లీలలను స్మరించు విడువక ధ్యానించు. ధ్యానంలో వివేకం కలుగుతుంది. సద్గుణాలు ఏర్పడతాయి. విచక్షణ జ్ఞానం కలుగుతుంది. దానితో భక్తిభావమేర్పడుతుంది. భక్తి అధికమై నిష్కామమైనపుడు భక్తునకు

లేమియన్నది లేదు. ప్రేమపూరితమైన భక్తిభావముతో తాత్కాలిక అవసరాలు, ఆడంబరాలు తొలగుతాయి. వైరాగ్యధోరణిలో అడుగిడుతాడు. అప్పుడు ఆశలు వ్యామోహాలు, అహంకార, మమకారాలూ, దహింపబడతాయి. సుఖదుఃఖాలు సమానమవు తాయి. సుఖాలు, దైవచింతన రెండూ పరస్పర విరుద్ధభావాలు ఆ రెండూ ఒకవరలో నిలువవు. అందుకే దైవధ్యానం నీలో ఆరంభమయితే సుఖాలు అయిన రెండవభావం నీ హృదయాన నిలువదు. దానికి స్థానముండదు. సుఖాల ఉనికి దూరమవు తుంది. అప్పుడు నీ భక్తిభావము స్థిరమవుతుంది.

"భక్తికన్న సన్మార్గముకలదె" అన్నాడు త్యాగయ్య. భక్తి అన్ని కోర్కెలు నెరవేర్చే చింతామణితో సమానమన్నాడు. అన్నమయ్య. పలికెడిది భాగవతమట పలికించెడివాడు రామభద్రుండట అన్నాడు పోతనామాత్యుడు. నడవటం, నీవంతు నడిపించెడి వాడు ఆ భగవంతుడే అన్నాడు అన్నమయ్య. భక్తి ముక్తి ఇచ్చేవాడు భగవంతుడే భక్తికి దాసుడౌతాడు భగవంతుడు. నవవిధభక్తి మార్గములలో ఏదో ఒక సఖ్యభావముతో భగవంతునిసేవించు. కొండంత దేవునికి కొండంత పత్రి అవసరములేదు. నిజభక్తితో, పత్రమో, పుష్పమో, పండో, ఫలమో చివరకు ఒక నీటిబొట్టు చల్లి సేవిస్తే ఆ భగవంతుడు ప్రీతిపాత్రుడౌతాడు. అలాగే శ్రీసాయి

షిరిడీలో తన సమక్షంలో మసీదులో నున్న తార్కాడ్ కుమారునితో నేను నివేదన సమయానికి మీ ఇంటికి వెళ్ళాను కాని అక్కడ నాకు ఏమిదొరకలేదు. ఆకలితో తిరిగివచ్చాను. నాకు పంచభక్ష్య పరమాన్నములు దొరకలేదు అనలేదు. ఏమీలేవు అన్నారు. గీతలో చెప్పినట్లు ఫలమో, పుష్పమో తోయమో దొరికితే, భక్తితో ఒకసారి నివేదించిన దయినా అర్పిస్తే ఆనందంగా ఆస్వాదిస్తాడు. సంతృ ప్తిని వెలిబుచ్చుతాడు. ఆయన మహిమలను, లీలలను, ఆయన అమూల్యసందేశాలను పాటించండి. ఈ క్లుప్తమయిన సంగ్రహ చరిత్ర పుస్తకమును ఎల్లవేళల మీవద్ద ఉంచుకోండి ఈ పుస్తకాన్ని మీ హృదయానికి హత్తుకోండి. అందున్న అమూల్య సందేశముల మీ హృదయ కుహరంలో దాచుకోండి, మీకు భయాలు, బాధలు, తొలగుతాయి. ఆపదలు అడ్డురావు, సర్వసుఖాలు చేకూరుతాయి. సంసార సాగరాన్ని అవలీలగా దాటుతారు మానసిక శాంతి చేకూరుతుంది.

సాయినాధుడు ఒకసారి ఇలా అన్నారు. ఒక దినాన నాకు ఆరోగ్యం సరిగాలేక నాగుండె దడ దడలాడింది విపరీతమయిన బాధతో విలవిలలాడుతూ ప్రాణము పోవునేమో అన్నంత భయం కలిగింది. వెంటనే విష్ణుసహస్రనామపుస్తకాన్ని గుండెకు హత్తు కున్నాను. అంతే నా బాధలన్నీ చేతితో తీసివేసిన విధంగా తృటిలో

తొలగిపోయాయి అని స్వయంగా చెప్పారు. అలాగే నిరంతరం సర్వశక్తి సమన్వితమైన ఈ పుస్తకాన్ని మీచెంత నుంచుకోండి. కష్టాలలోను, సమస్యల పరిష్కారములలోను, భయ, భీతులందు హృదయానికి హత్తుకోండి కష్టాలు తొలగి సమస్యలు మంచులాగా కరిగిపోతాయి. శాంతి సుఖాలు చేకూరుతాయి. సర్వం సుఖ మయం, శాంతిమయం అవుతుంది.

హృదయపూర్వకంగా దైవనామాన్ని స్మరిస్తే ఎట్టి బాధలు కలగవు. కలిగినా వాటిని దాటగల శక్తి ఆ భగవంతుడే కలుగ జేస్తాడు. మనదృష్టిని పవిత్రమైన దైవసంబంధమైన విషయాలపై దృష్టినిల్పండి. ఏకాగ్రతకొరకు మొదటిలో రమణ మహర్షి ఒక నక్షత్రముపై దృష్టినిల్పి అలవాటు చేసుకున్నాడట. అట్టి ఏకాగ్రత అలవరుచుకో, హృదయం చాలా సున్నితమైంది. అదిచూచిన, విన్న, విషయ పరిజ్ఞానాన్ని దానిపై ముద్రించు కుంటుంది. అలాగే సాయితత్వాన్ని, సాయి, నామరూపాలను హృదయములో ముద్రించుకో ఏకాగ్రతతో నిశ్చల చిత్తంతో ధ్యానించు.

శ్లో॥ అనన్యాశ్చింతయంతోమాం యోజనా పర్యుపాసతే।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం మహామ్యహం॥

అన్యచింతనలు మాని నిరంతరము దైవాన్ని స్మరిస్తే ఆయనే మన యోగక్షేమాలను చూచుకుంటాడు. సర్వకర్మలను దైవ

భావంతో ఆచరిస్తే అన్నీ సఫలమవుతాయి.

భక్తియే ముక్తికి హేతువు । గీతాసారమే సంసారనావకు ఆధారం

శ్లో॥ సదా సత్స్వరూపం చిదానందకందం । జగత్సంభవస్థాన సంహారహేతుమ్।
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం।నమామీశ్వరం సద్గురుం సాయినాధమ్॥

భా. నిరంతర స్వరూపుడు, ఆనందదాయకుడు, జగమునకు సృష్టి, స్థితి, లయకర్తయైనవాడు భక్తుల కొరకు మానుష శరీరమున అవతరించిన ఈశ్వరుడవగు శ్రీసాయి నీకు హృదయపూర్వక నమస్కృతులు, అర్పించు చున్నాను.

శ్లో॥ భవాంబోధి మగ్నార్దితానాం జనానాం।స్వపాదాశ్రితానాం స్వభక్తిప్రియాణామ్।
సముద్ధారణార్థకహి సంభవంతం। నమామీశ్వరం సద్గురు సాయినాధమ్॥

భావము : సంసార సాగరమందు మునిగిన ఆర్తులను, నీ పాద సేవకులను, ప్రియభక్తులను ఉద్ధరించుటకు, కలియుగమున అవతరించిన శ్రీసాయినాథా నీకు ప్రణామములు.

శ్లో॥ ఆజన్మాద్యమేకం పరంబ్రహ్మసాక్షాత్।స్వయం సంభవంరామమేవావతీర్ణమ్
భవద్దర్శనాత్సంపునీతః ప్రభోమాంహం। నమామీశ్వరం సద్గురు సాయినాధమ్॥

భావము : జన్మరాహితుడైన సాక్షాత్పరబ్రహ్మ స్వరూపుడవు రామునిగా అవతరించావు, నీ దర్శనభాగ్యముచే పునీతుడనయ్యాను. మరల మరల నీ దర్శనభాగ్యం కలిగించు శ్రీసాయినాధ నీకు నమస్కారములు.

కోటివిద్యలు కూటికొరకే – పద్దపాట్లన్నీ పొట్ట కొరకే ।
చేయు పూజలన్నీ దైవచింతనకే – చేరవలసింది దైవసన్నిధికే॥

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంధములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీ హరి సీతారాం దీక్షిత్ (కాకాసాహెబ్ దీక్షిత్) విరచిత గురుదిన పారాయణ గ్రంథము

శ్రీ సాయి కథామృతము (గురుదిన పారాయణ గ్రంథం) - కాకాసాహెబ్

శ్రీ సద్గురు సాయినాధ్ మహరాజ్ ప్రప్రధమంగా 1872వ సంవత్సరములో షిరిడీగ్రామంలో ఒక వృద్ధురాలైన నానాచోప్‌దాద్ తల్లికి వేపచెట్టుక్రింద తపోనిష్టలో నున్న ఒక బాల ఫకీరుగా దర్శనము కలిగించారు. షిరిడీ గ్రామము అహమదనగర్‌జిల్లా కోపర్గాం తాలూకాలో నున్న ఒక కుగ్రామము. సాయిబాబా జన్మస్థలముగాని, ఆయన పుట్టు పూర్వోత్తరాల గురించిగాని, ఎలాంటి నిర్దిష్టమైన సమాచారము తెలియదు. పూర్వం నైజామ్ రాష్ట్రములోని పలు గ్రామాలైన సేలు, జల్నా, మన్మాడ్, పత్రి, పుర్భాలి, ఔరంగాబాద్, బీడ్, బీదర్ తదితర గ్రామాలపేర్లను మాటల ప్రస్తావనలో పలుమార్లు పలికేవారు. అచ్చటి గ్రామాలవారు వస్తే అక్కడి ప్రముఖ వ్యక్తుల పేర్లను వారి యోగక్షేమాలను, వివరంగా అడిగితెలుసుకొనేవారు. బాబా కులం గాని మతంగాని నిర్ధారణగా తెలియదు. బాబా అన్ని మతము లను సమానంగా గౌరవించేవారు అందుచే హిందువులు హిందువని, ముస్లిములు, ముస్లిమని తలంచేవారు.

జనులందరు ఆయనను అవతారపురుషునిగా భావించి కొలిచేవారు. బాబా ఎల్లప్పుడు భగవంతుని స్మరిస్తూ ఉండేవారు. నేను

భగవంతుణ్ణి (అనల్‌హక్) అని ఎప్పుడూ చెప్పలేదు. బాబా సర్వజ్ఞుడని, సర్వశక్తివంతుడని జనులు సేవించేవారు. బాబా కాకా సాహెబ్‌తో "నామరణానంతరము ఎనిమిది సంవత్సరముల, బాలు నిగా తిరిగి అవతరిస్తాను అని వారి మాటల మధ్యలో చెప్పారట"ఆ వచ్చు సమయము ఎప్పుడో తెలియదు.

బూటికి జ్యోతిషం నేర్పుట :

బాబా సాధుపుంగవులలో సర్వశ్రేష్ఠుడని విన్న ఒక జ్యోతిష్య పండితుడు బాబావద్దకువచ్చి జ్యోతిషగ్రంధాలన్ని బాబా చేతిలో నుంచి వారు స్పృశించి తిరిగిఇస్తే తాను జ్యోతిష్యంలో విశేష ప్రావీ ణ్యం సంపాదించి విశేషంగా ధనమార్జించవచ్చునను ఆశతో వచ్చి జ్యోతిష గ్రంధాలను బాబావారి చేత నుంచారు. సర్వజ్ఞుడైన బాబా ఆతని దురాశను గమనించి సర్వజ్ఞుడు కాలేడని తలంచి ప్రక్కనే యున్న సరిగా చదువేరాని బూటీకి ఆ గ్రంధాన్ని ఇచ్చారు. జ్యోతిష్యుడు నిరాశతో తిరిగివెళ్లాడు. బూటీ ఆ పుస్తకం తెరచి, అక్షరం, అక్షరం కలుపుకుంటూ చదవటం ప్రారంభించి కొద్దికాలంలో జ్యోతిషశాస్త్ర పండితుడయ్యాడు. మంచిపేరు ప్రతిష్టలు సంపాదించాడు.

ఎవరికి దక్కవలసిన ఫలితం వారికి దక్కుతుంది. అదే దైవ సంకల్పం సాయిదీవెన.

దాసగణు రచనలు : గంగాయమునలు :

శ్రీసాయి అనంతశక్తిని ఆశువుగా వర్ణించసాగాడు. ఓ సాయి ప్రభూ! త్రిమూర్తుల త్రిగుణాత్మకమూర్తివి. నామనసు చంచలము కానీక నీయందే లగ్నమగునట్లు వరమియ్యితండ్రి అని పరిపరివిధాల దాసగుణ ప్రార్థించసాగాడు. సాయికృపకు పాత్రుడై, సాయిపై అనేక గ్రంధాలు కీర్తనలు రచించాడు. బాబా పాదాలనుండి ఉద్భవించిన గంగాజలాన్ని భక్తులంతా తీర్థంగాసేవిస్తే దాసగణు అది అతి పవిత్రంగా శిరస్సుపై చల్లుకున్నాడు. 1903వ సం॥లో "సంత్ కథా మృతం" అనేగ్రంధాన్ని రచించాడు. 1906 సం॥లో భక్తిలీలామృతం అనే గ్రంధంవ్రాస్తూ అందులో సాయి చరిత్రను వివరించాడు. సాయి హారతులలో కొన్ని పాటలను దాసగణు రచించాడు. 1918 సం॥లో "సాయి స్తవన మంజరి" అను కావ్యాన్ని రచించి ధన్యుడయ్యాడు.

బాబా ఎల్లప్పుడు "అల్లామాలిక్" అనే దైవనామాన్ని స్మరిస్తూండేవారు. నవ్వుతూ మాట్లాడేవారు. ఆయనవద్ద ఒక కర్ర దండం, గురుప్రసాదంగా భావించే ఒక ఇటుకరాయి ఉండేవి. వారి దృష్టిలో రాజు,పేద అందరుసమానులే. భేదమన్నది ఆయన మనసున లేదు. సాయి సర్వము తెలిసిన ప్రజ్ఞాశాలియైనా పిచ్చివానిలా ప్రవర్తించేవారు. సుదూర ప్రాంతములలోనున్నా సర్వాంతర్యామియై కాపాడేవారు. 1910వ సం॥లో దీపావళి ముందురోజు ధునిముందు కూర్చొని ధ్యానంచేసుకుంటున్నారు. బాబా హఠాత్తుగా తన చేతులను

ధునిమంటలలో పెట్టాడు. అప్పుడే అక్కడకు వస్తున్న శ్యామా ఆ దృశ్యాన్ని చూచి పరుగునవెళ్ళి బాబాను నడుముపట్టి వెనుకకు లాగాడు. దేవా ఏమిపనిఇది ? అని అడిగాడు.

బాబా ఇలా చెప్పారు. దూరాన ఉన్న ఒకపల్లెటూరిలో కుమ్మరి స్త్రీ బిడ్డను తన ఒడిలో నుంచుకొని కొలిమి ఊదుతున్నది. లోపల తనభర్త పిలువగా పరధ్యానంలో తన ఒడిలోని బిడ్డను మరచి లేచింది. ఒడిలోని బిడ్డ జారిపోయాడు దిక్కుతోచని స్థితిలో ఆమె ఎలుగెత్తి నన్ను తలచింది. ఆ బిడ్డను కొలిమినుండి కాపాడాను నా చేతులు కాలాయి ఫరవాలేదు. బిడ్డప్రాణాలు దక్కాయి అని చెప్పారు. వార్త తెలిసిన నానా వెంటనే పరమానంద్ అను ప్రముఖవైద్యుని తీసుకుని షిరిడీవచ్చి బాబాకు వైద్యముచేయబోగా వైద్యుని తాకనివ్వ లేదు. కనీసము చేయినైనా చూపలేదు. "నా వైద్యుడుఅల్లయే." అని పలికారు. కుష్ఠురోగియైన భాగోజీచేత చేతి పుండుకు నేయి వ్రాయించుకొని కట్టు కట్టించుకున్నారు.పుండుమానినా భాగోజీచేత నేతితో మర్దన చేయించుకొని ప్రతినిత్యం కట్టుకట్టించుకొనేవారు. బాబా సమాధి చెందువరకు ఈవిధమైన సేవ బాగోజీచేత చేయించు కున్నారు.

శ్యామా :

'శ్యామా' షిరిడీ గ్రామములోని ఒక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసేవాడు. ఆయన అసలుపేరు "మాధవరావు బల్వంత్ దేశపాండే" ఈయన తరచుగా మసీదుకువచ్చి బాబాకు చిలుము

తయారుచేసి ఇచ్చేవాడు. గ్రామంలో అందరు బాబాను పరిపూర్ణ విశ్వాసంతో కొలిచేవారు. కొందరు ఆయన గంభీరమైన ఆకార, స్వరూపాలను చూచి, సన్నిహితులు కావడానికి సంకోచించేవారు. శ్యామా లాంటి కొందరు అతిసన్నిహితులై వారి సేవకు అంకిత మయ్యారు. బాబాను దర్శించుటకు వచ్చు భక్తులకు కూడా శ్యామా తగు సేవచేస్తూ వారికి మార్గదర్శకుడయ్యేవాడు. బాబాతో చనువుగా తిరుగుతూ భక్తుల అభిష్టాలను బాబాకు తెలిపి వారికి సంతృప్తిని కలిగించేవాడు. శ్యామా నిరంతరం బాబా సేవలోనే గడిపి ధన్యు డయినాడు. శ్యామా 1940 సంవత్సరం ఏప్రియల్ నెల 26తేదీన షుమారు 80 సంవత్సరముల వయస్సున మరణించాడు.

బాబా సాహేబ్ డేంగలే :

బాబా సాహెబ్ డేంగలే నీమ్‌గావ్ గ్రామనివాసి. బాబాభక్తుడు. బాబా అప్పుడప్పుడు నీమ్‌గావ్‌లో డేంగలేను కలసేవారు. అలాగే షిరిడీకి దక్షిణాన మూడుమైళ్ళదూరములోనున్న రహటా గ్రామంవెళ్ళి ఆ గ్రామ నివాసియైన 'చంద్రఖాన్‌శేఠ్ మార్వాడి' ఇంటికి వెళ్లుతుండే వారు. చంద్రఖాన్ మరణానంతరం అతని కుమారుడైన కుశాల్ చంద్‌శేఠ్ కూడా అలాగే ఆదరించేవారు. 'రహటా' గ్రామవాసు లెవరైనా షిరిడీ వస్తే, కుశాల్‌చంద్ యోగక్షేమాలు వారిని అడిగి తెలుసుకొనేవారు. షిరిడీ రమ్మని కబురు చేసేవారు.

బాబా సాహెబ్ డేంగలే సోదరుడైన నానాసాహెబ్ డేంగలేకు, పుత్రసంతానములేదు. పుత్రసంతానము కొరకు రెండవ వివాహం చేసుకున్నా పుత్రులు కలుగలేదు. అన్న సలహాతో నానాసాహెబ్ వచ్చి బాబాపాదాలను ఆశ్రయించగా, పుత్రసంతానం కలుగుతుందని బాబా ఆశీర్వదించారు అలాగే పుత్రసంతానం కలిగింది. నానా సాహెబ్ బాబాయొక్క అతీంద్రియ శక్తులగురించి, ప్రభుత్వ అధికారు లకు తరచుగా వివరించి చెప్పిడివారు. కలెక్టరు అయిన 'చిదంబర్ కేశవ్' బాబా మహిమలను విని, అనేకమంది ప్రజలతో వచ్చి బాబాను కలిసి సంతృప్తిచెందాడు. బాబాపై అపారమైన విశ్వాసం పెరిగి పరమభక్తుడయ్యాడు.

చెక్కబల్ల :

ద్వారకామాయి మసీదు శిధిలావస్థకు చేరింది. పై మట్టి కప్పురాలుతుండేది. క్రింద దుమ్ము విపరీతంగా పేరుకుపోయింది. అదిచూచి నానాసాహెబ్ బాబాపడుకోటానికి, ఒకచెక్కబల్లను తెచ్చి దానిని పాతగుడ్డపీలికలతో పైకప్పుకు వ్రేలాడదీశాడు. ఆ గుడ్డ పీలికలు చెక్క బల్లబరువునుకూడా మోయలేవు. ఆ బల్లపై ఆశ్చ ర్యంగా బాబా నిదురించేవారు. బల్లనాలుగు ప్రక్కల దీపాలు వెలిగించి పరుండేవారు. ఈవింత చూచుటకు అనేకమంది వస్తుండే వారు. ఈ వింత ఎవరకు అర్ధముకాలేదు. చూచుటకు జనసమర్ధం బాగా పెరిగింది. బాబా విసుగుచెంది ఆ చెక్కబల్లను విరుగకొట్టారు.

ఖపర్డే కొడుకు ప్లేగువ్యాధి :

దాదాసాహెబ్ ఖపర్డే తనభర్యా, కుమారునితో కలసి 1911వ సం॥డిశంబరు 6వతేదీ రెండవసారి షిరడీవచ్చారు. ఒక సంవత్సరం పాటు ఆయన సన్నిధిలో నున్నారు. ఆ సమయాన షిరిడీలో ప్లేగు వ్యాధి వచ్చింది. ఖపర్డే కుమారునికి వ్యాధిసోకి తీవ్రమయిన జ్వరంతో పొక్కులతో బాధపడసాగాడు. వారు ఆందోళన చెంది తమ స్వగ్రామ మయిన 'అమ్రోవతికి'వెళితే తగ్గుతుందేమోనని తలంచి, బాబా అనుజ్ఞ కొరకు వారి సమీపానికి వచ్చారు. ఖపర్డే భార్య వెళ్ళి బాబాపాదాల నంటి తనకొడుకు పరిస్థితి వివరించింది. అమ్మా ఆకాశము మేఘావృతమైయుంది. వర్షము పడగానే మేఘాలు కరగి పోతాయి. భయపడకు మీ బాబు బాధలు నేను స్వీకరించి అనుభవిస్తున్నాను. అంటూ కఫనీతీసి నిగనిగలాడుతూ కోడిగ్రుడ్డు ప్రమాణంలోనున్న గ్రంధులును చూపారు. అక్కడి భక్తులందరు ఆశ్చర్యపోయారు. అంతలో ఆమె వెళ్ళి కొడుకును చూడగా పొక్కులు లేవు. జ్వరము తగ్గింది. బాబా సర్వజ్ఞుడనే నమ్మకం ఏర్పడ్డది. బాబాను ఎలా కొలవాలో తెలియక కన్నీటితో పాదాలు కడిగారు.

భక్తుల బాధలను తాను స్వీకరించి వారికి స్వస్థత చేకూర్చు కరుణామయుడు.

డా॥ పండిత్

డా. పండిత్ తాత్యాసాహెబ్ నూల్కర్ స్నేహితుడు. నూల్కర్ బలవంతంపై పండిత్ షిరిడీవచ్చి, బాబా పాదాలకు నమస్కరించి వారి ప్రక్కనే కూర్చున్నారు. బాబా అతనిని కాసేపు చూచి దాదా భట్టువద్దకు వెళ్ళమని ఆజ్ఞాపించారు. ఆయన ఆజ్ఞనుసారం వాడలో నున్న దాదావద్దకు వెళ్లాడు. దాదా పూజాసామగ్రి పళ్ళెంతో మసీదుకు రాబోతున్నాడు. దాదా పండిత్‌ను చూచి "నేను బాబాను పూజించు టకు వెళుతున్నాను నీవు వస్తావా? అని అడిగాడు. సరేనని పండిత్ దాదాను అనుసరించాడు. దాదావెళ్ళి బాబాను కీర్తిస్తూ పూజచేయ సాగాడు. పండిత్ తన్మయత్వము చెంది, భక్తి పారవశ్యంలో దాదాచేతి పళ్లెరమునుండి చందనముతీసి బాబా నుదిటి పై త్రిపుండ్రపు రేఖలు దిద్దాడు.

అతని చర్యకు అంతా భయపడ్డారు. కాని బాబా ప్రసన్నవద నంతో ఆయన చర్యకు సంతసించారు. బాబా కంఠానికి ఒక్క మహల్సాపతి మాత్రమే చందనము వ్రాసేవారు. ఎవరు అపనికి సాహసించరు. ఇంకెవరిని అనుమతించరు. అట్టిది పండిత్ వ్రాస్తుంటే మీరు ఎందుకు అంగీకరించారు? అని దాదా అడిగాడు. అప్పుడు బాబా "డాక్టర్ పండిత్ యొక్క గురువు బ్రాహ్మణుడు, నన్ను ముస్లిము అని సంకోచించక తన గురువులా భావించి నిస్సంకోచంగా పూజిం చాడు అందుకే అతనికి అడ్డుచెప్పలేకపోయాను అన్నారు.

భక్తి, శ్రద్ధల కనుగుణంగా ఉంటుంది బాబావారి భావన అని అర్ధమయింది.

చోల్కర్ :

దాసుగణు హరికథ చెబుతూ ఆ కథలో సాయిమహిమలు, వారి లీలలను విపులంగా వివరించాడు. ఆ కథలు విన్న భక్తులలో చోల్కర్ ఒకడు. ఆతడు సాయిమహిమలను విని పరవశుడై సాయిపై అపారమైన భక్తి భావము ఏర్పడ్డది. అతనికుటుంబం పెద్దది, ఉద్యోగం చాలా చిన్నది. పైగా అదివ్రాతపరీక్షతో ఉత్తీర్ణుడైతేగాని ఉద్యోగము నిలువదు. సాయిపై కలిగినభక్తిభావంతో నేను ఈ వ్రాతపరీక్షలో ఉత్తీర్ణుడనై ఉద్యోగము ఖాయమయితే షిరిడీవచ్చి బాబాను దర్శించు కొని, పటికబెల్లం భక్తులకు పంచిపెడతాను అని మ్రొక్కుకున్నాడు. ఆయన ఉద్యోగం ఖాయమయింది.

మ్రొక్కు తీర్చుటకు షిరిడీవెళ్ళాలి. వెళ్లుటకు డబ్బులు అవసరం. నెలజీతం సరిపోతున్నది. మిగులటలేదు. అందుకని తాను త్రాగు టిలో చక్కెరలేకుండా త్రాగేవాడు. ఆ చక్కెర కయ్యేఖర్చు మిగిల్చి షిరడీవెళ్లి బాబా పాదాలకు సాష్టాంగనమస్కారమాచరించి భక్తులకు పటికబెల్లం పంచిపెట్టి, తన మ్రొక్కుతీరినదని సంతోషిస్తు బాబా ప్రక్కన కూర్చున్నాడు. బాబా జోగ్‌నుపిలచి ఇతనికి టీలో చక్కెర ఎక్కువగావేసి తీసుకురా అన్నారు. ఆ మాట చోల్కర్‌కు అర్థమయింది.

బాబా పాదాలపై పడి కన్నీటితో కాళ్ళుకడిగాడు. 'టీ అంటే ఏమిటో తెలియని బాబా టీ ఎందుకు అడిగారు అని ఆశ్చర్యంతో చోల్కర్‌ను అడుగగా ఆయన తన స్థితిని వివరించాడు.'

ఎదుటివారి మనసును ఇట్టే గ్రహించి సంతృప్తిపరచు, దివ్య మహిమలుగల దైవస్వరూపులు. ఆయనను సశరీరునిగా చూచిన వారు మరుజన్మలేని మహనీయులు.

బయిజా బాయి :

శ్రీసాయి! తాత్యాను అమితంగా ప్రేమించేవారు. చాలా గారా బంగాచూసేవారు. ప్రతినిత్యం తాత్యాకు డబ్బులిచ్చేవారు. తాత్యా సాయినాధుని బంధువులా మామా అని పిలచేవాడు. సాయిదగ్గర తాత్యా అతిచనువుగా పెరిగాడు. వారిద్దరు అత్యంత ప్రేమానురాగా లతో కలసిమెలసి మెలిగేవారు. సాయి చావడిలోనున్నా మసీదులో నున్నా బాబా సమస్త వ్యవహారాలన్నీ తాత్యాచూచేవాడు. సాయి చావడిలో నిదురించే పూట తాత్యామసీదుకొచ్చి సాయినిలేపి చేయి పట్టుకొని చావడికి తీసుకువెళ్లి అక్కడ చక్కని ఆసనము అమర్చి దానిపై కూర్చుండబెట్టేవాడు. చిలుముతయారుచేసి సాయికి ఇచ్చే వాడు.

తాత్యా తల్లి, బయిజాబాయి సాయిని వెర్రివాడు, పిచ్చివాడు అని ప్రజలు భావించేరోజులలోనే సాయిని భగవంతునిగా భావించి

కొలిచి సేవించేది. ఆమె ఇంట సాయి నాలుగైదుసార్లు భిక్షచేసేవారు బయిజాబాయి, సాయిని సేవించిన పుణ్యఫలితంగా ఆమెకొడుకైన తాత్యాను ప్రాణప్రదంగా చూచి అతనికి ప్రాణదానం చేశారు.

శ్రీరామనవమి పండుగరోజున నానాసాహెబ్ నిమోన్కర్‌చేత ఒకజెండా, అహమ్మద్‌నగర్ నివాసియైన దామోదర్ సేర్‌చేత ఒక జెండా తెప్పించి, ఈ రెండు జెండాలను ఊరేగింపుతో మసీదుకు తెచ్చి మసీదుకు ఇరువైపుల బాబా కట్టించేవారు. నానాసాహెబ్ నిమోన్కర్ నిరంతరం సాయి సేవలోనే యుండేవాడు. ఒక్క స్నాన, సంధ్యాది కర్మలకు మాత్రమే ఇంటికి వెళ్లేవాడు. సాయిని భక్తిశ్రద్ధలతో సేవచేసిన ధన్యజీవి. శ్రీసాయి సమాధిచెందిన కొద్దిరోజులకే 1919వ సం॥ జనవరిలో నిమోర్కర్ మరణించాడు. సాయి అతనిని "ముసలికాకా" అని పిలచేవారు. నిమోర్కర్ అందరిలోను సాయి రూపాన్నే చూచేవాడు. ఎవరిని పిలచినా వారి నందరిని సాయి బాబా అని అతిగౌరవంగా సంబోదిస్తూ పిలచేవారు. రానురాను తనభార్యను కూడా రాసాయిబాబా అని పిలచేవాడు. అదేమని ఆమె అడిగితే అందరిలో నున్నది "సాయియే" గదాఅని సమాధానమిచ్చే వారు. అందరిలోను పరమాత్మను చూడగల స్థాయికి ఎదిగిన ఉన్నతుడు, బాబాకు కుడి వైపున ఆయన జొబ్బపట్టుకొని గోడకు ఆనుకొని నవ్వుతూ నిలబడిన వ్యక్తియే నిమోర్కర్ ఆయనను చావడి ఉత్సవ ఫోటోలో చూడవచ్చు. ఎడమవైపున బూటీని చూడవచ్చు.

'దామోదర్ సావ్లారామ్' అనునాతనికి ముగ్గురు భార్యలున్నా సంతానములేక నిరంతరం దుఃఖిస్తుండేవాడు. శ్యామా మామగారైన గోవిందరావు పత్నేకర్ దామోదర్‌తో "మీరు సాయిబాబాను దర్శించి వారి ఆశీర్వాదం పొందితే మీకు తప్పక సంతానం కలుగుతుంది అని సలహాఇచ్చాడు. ఆ ప్రకారము సాయిని సేవించగా పుత్రసంతా నం కలిగింది. పరమానందంతో ఒక క్రొత్త జెండా తెచ్చి పండుగ పర్వదినాన ఊరేగించేవాడు. ఆ దినమే ఘనంగా బీదసాదలకు అన్న సంతర్పణ జరిపేవారు.

పూజహారతులు :

సాయి మొదటి రోజులలో తనకు పూజ చేయనిచ్చేవారు కాదు. మహల్సాపతి చొరవతో ఆయనకు సేవచేయడం ఆరంభ మయింది. ఆయన తరువాత నీమ్‌గావ్ నివాసియైన సీతారాండేంగల్ చేసిన పూజను స్వీకరించారు. తదుపరి నానాసాహెబ్ చందోర్కర్ చిన్న కొడుకైన బాపూ అని పిలవబడే మహాదేవుడు పూజచేశారు. సాయి వ్యక్తి పూజకు అంగీకరించేవారుకాదు, కాని భక్తుల చొరవతో పూజలు నిర్విఘ్నంగా జరుపుతుండేవారు. తరువాత 1908వ సం॥లో పండరీ పురంలో సబ్‌జడ్జిగా పనిచేసిన తాత్యాసాహెబ్ నూల్కర్ (లక్షణకృష్ణాజీ) ద్వారా హారతి ఇవ్వడం ఆరంభమయింది. ఆతడు పదవీ విరమణ చేసి షిరిడీచేరి సాయిసేవలో కాలంగడుపుతూ ధన్యుడయ్యాడు.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంథములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

చాంద్‌భాయి, ధూప్‌ఖేడ్ గ్రామకరణంలోగా అతని గుర్రం తప్పిపోయింది. దానిని వెతుకుతూ పోతుండగా ఒకవేపచెట్టు క్రింద చిలుము తయారు చేసుకొనుచున్న బాబాను చూచాడు. ఇంతలో బాబాయే అతనిని పిలచి చిలుముతాగి వెళుదువుగానిరా! అన్నారు. నా గుర్రము పోయినది దాని కొరకు వెతుకుతున్నాను. అని చాంద్ సమాధానమిచ్చాడు. నీ గుర్రము ఎక్కడకు పోలేదులే! ఈ పొదల చాటున మేయుచున్నది అనగా వెంటనే చాంద్‌భాయ్‌వెళ్ళి ఆ ప్రదేశ ములోనున్న గుర్రాన్ని చూసి ఆశ్చర్యచకితుడయ్యాడు. గుర్రాన్ని తీసుకొని బాబావద్దకు వచ్చాడు.

బాబా చిలుము తయారుచేశాడు కాని వెలిగించుటకు నిప్పు నీరు లేవు కదా! ఎలా వెలిగిస్తాడు, అని చాంద్ అనుమానిస్తుండగా, బాబా తన సట్కాను భూమిపై కొట్టగా నీరువచ్చింది. ఆ నీటితో చిలుముతడుపుకొని మరల కొట్టగా నిప్పువచ్చింది. ఈ వింతను చూచిన చాంద్ బాబా మహానుభావుడని గ్రహించాడు. సవినయంగా బాబాను తన ఇంటికి రమ్మని ఆహ్వానించాడు. అలాగే బాబా చాంద్ భాయిఇంట కొన్ని రోజులుండి చాంద్‌భాయి మేనల్లుని పెండ్లి బండ్లతో షిరిడీచేరాడు. పెండ్లివారు ఖండోబాదేవాలయంలో విడిది చేశారు. ఆ గుడిపూజారియైన మహల్సాపతి బాబావర్చస్సును చూచి అప్రయ త్నంగా "సాయిబాబా" అని పిలిచాడు తదుపరి షిరిడీగ్రామములో

నన్ను, తన మిత్రులైన కాశీరాం శిందేకు అప్పా జోగ్లకు బాబాను పరిచయం చేశాడు. బాబా అప్పటినుండి షిరిడీవదలి ఎక్కడకు వెళ్లలేదు. షిరిడీ స్థిరనివాసమయింది. మహల్సాపతి కాశీరాం, అప్పాలు బాబాకు అనుంగుభక్తులయ్యారు. కాశీరాం, బాబాను భగవంతునిగా, మనసారానమ్మి పూజించేవాడు. ఆయనకు ఆకుపచ్చటోపీ, కఫ్నీ కుట్టించి ఇచ్చాడు. తరువాతి కాలంలో బాబా ఆకుపచ్చ వస్త్రాలను తీసివేసి తెల్లబట్టలను ధరించేవారు. కాశీరాం, బాబాకు చిలుము కాల్చుటకు కావలసిన పుగాకు, ధునికి కావలసిన వంటచెరకు, ఏర్పాటుచేస్తూ కొంతడబ్బులు కూడా బాబాకు ఇచ్చేవాడు. రాను రాను తనసంపాదనంతా బాబాముందుంచి కావలసినంత తీసు కొమ్మనేవాడు. బాబాఒకటి, రెండు పైసలుమాత్రమే తీసుకొనేవారు. బాబా డబ్బులు తిరస్కరిస్తే కాశీరాం మానసికంగా బాధపడుతూ కన్నీరు కార్చే వారు బాబాకు ఏమికొదవని మనము ఇవ్వగలం. ఆయనవద్ద లేనిదేమి? మనవద్ద ఉన్నదేమి? సృష్టిలోని సమస్తము ఆయనదే, ఆయనే సర్వస్వము, ఆయన జేబులోనున్న డబ్బును మనంతీసి మీకు ఎంత కావాలి అని అడిగినట్లుంటుంది.ఆయన కివ్వగల అర్హత శక్తిమనకు లేదు. అనేవిషయం తరువాతి కాలంలో కాశీరాంకు అర్థమయింది. అతని అహంకారం తగ్గింది. నిశ్చలమనస్సుతో నిశ్చింతగా బాబాను సేవించసాగాడు.

బాలాజి పటేల్ సేవార్కర్ భక్తి :

బాలాజీ పటేల్ సేవార్కర్ సాయిభక్తుడు. ఆయన తన సంసార జీవితాన్ని వదలి సాయిసేవకు తన జీవితాన్ని అంకితంచేసిన భక్త వరేణ్యుడు. "రాధాకృష్ణ ఆయీ" జీవించియున్న కాలంలో సాయిబాబా నడిచేమార్గాలను మసీదును పరిసరాలను శుభ్రంచేస్తూ ఉండేది. ఆమె తదనంతరం ఆపనులన్నీ సేవార్కర్ నిర్వహించేవాడు. ఈయన బాబా మసీదులో నడిచేమార్గాలను కూడా శుభ్రంచేస్తూ సాయిచరణ తీర్థాన్ని, వారు స్నానముచేయునపుడు వారి శరీరము నుండి వచ్చిన నీటిని, వారు ఎంగిలిచేసిన నీటిని మాత్రమే త్రాగే వాడు. తన పొల ములో వచ్చిన సంపదను సాయిబాబాకు సమర్పించివారు తిరిగి ఇచ్చిన సొమ్ములో కొంతమాత్రమే స్వీకరించే వాడు. ఇలా కొంత కాలము తరువాత బాబా అనుజ్ఞతో తన ఇంటికివెళ్లాడు. తరచు షిరిడీవచ్చి సాయిని దర్శించుకొని వెళ్లేవాడు ఇలా మరణాంతము వరకు జీవితం గడిపిన ధన్యజీవి.

భాగోజీసేవలు :

భాగోజిషిండే అను కుష్ఠురోగి బాబా చేతిని రుద్ది కట్టు కట్టేవాడు. హుక్కాతయారుచేసి ఇచ్చేవాడు. తరచు సాయిపాదాలను ఒత్తుతూ సాయి సేవచేసుకున్న నిస్వార్థ సేవకుడు. బాబా చేయి కాలినపుడు మానినా, ప్రతినిత్యం షిండేచేత కట్టు కట్టించుకొనే

వారు. ఇది వారు సమాధి చెందువరకు అదేరీతిలో సాగింది. వారి అనుబంధమేమో శ్రీసాయికే తెలియాలి.

శ్రీ సాయీశుని దినచర్య :

శ్రీసాయి బాబా తెల్లవారుఝామునలేచి కొద్దిసేపు ధుని ముందు కూర్చునేవారు. తదుపరినిత్య కృత్యాలు తీర్చుకొని, నీటితో ముఖాన్ని, చేతులను, కాళ్ళను అతినాజూకుగా చూడముచ్చటగా కడుగుకొనేవారు. ఐదు ఇండ్లకు భిక్షకువెళ్ళి, వారిచ్చిన రొట్టెకూరలను మసీదుకుతెచ్చి కొద్దిగా తిని దునిదగ్గర కూర్చేనేవారు. ఆ వచ్చిన భక్తులకు చిన్న, చిన్న కథల ద్వారా వేదాంతాన్ని వివరించేవారు. అప్పుడప్పుడు జామ, మామిడి, అరటిపండ్లనుకొని భక్తులకు ప్రసా దంగా ఇచ్చేవారు. అరటిపండ్ల తొక్కలను వలచి, పసిపిల్లలకు తల్లులు తినిపించినట్లు భక్తులకు పెట్టి వారిచేత తినిపించేవారు. తరువాత వారుపెంచే లెండీబాగ్ తోటకువెళ్ళేవారు. ఆ తోట పడమర వైపున భక్తుల సహాయంతో నూతిని త్రవ్వారు. ఆ నూతి నీరు సర్వవ్యాధి నివారణయని భక్తులు నమ్మి సేవిస్తారు. అక్కడనున్న రావిచెట్టు సమీపంతో బాబా కొంతసేపు కూర్చొని కాలంగడిపేవారు.

యశ్వంతరావు గాల్వినేకర్ 1942 జనవరి 13వ తేదీన ఆ తోటలో ఒకస్తంభాన్ని కట్టించి, దానిపై దీపముంచి దానికి "నందా దీప" మని పేరుపెట్టారు. బాబా మధ్యాహ్నం 2 గం॥ల వరకు మసీదులో ఉండేవారు. ఆ సమయమందు భక్తులు బాబాకు పూజలు

చేసేవారు. సాయంత్రం వరకు మసీదులోనే యుండేవారు. ప్రతిరోజు 3సార్లు ఇష్టాగోష్టి జరిపేవారు. (7–8) (9–2) సా.5 గం. సమయంలో భక్తులతో మాట్లాడేవారు. ఆ సమయాన భక్తుల సంశయాలకు సమాధానాలుదొరికేవి. అమూల్యమైన విషయాలను అనుభవాలతో జోడించి, లోతైన వేదాంత విషయాలను బోధించేవారు. వారి బోధనలోని సారాంశం భగవంతుని యందు నమ్మకం, అవసరం తెలుసుకొనుటకు ఓర్పుఅవసరం అనేవారు. శ్రీసాయి సులభశైలిలో చిన్నచిన్న కథల ద్వారా గంభీరమైన వేదాంత విషయాలను బోధించేవారు. బాబా తన ఎముకలు సమాధినుండియే సమాధానమిస్తాయి అనే వారు. ఇది సత్యమని నేటి భక్తుల అనుభవాలు నిరూపిస్తున్నాయి. ధునిలోని విభూతి సర్వవ్యాధి నివారిణిగా పనిచేస్తుంది. సర్వశుభాలనిస్తుంది.

కాశీరాం :

కాశీరాం సాయిబాబా భక్తుడు షిరిడీగ్రామవాసి. బట్టలవ్యాపారస్తుడు, వ్యాపారనిమిత్తం అనేక గ్రామాలు తిరుగుతుండేవాడు. ఒకసారి "నవూరు" గ్రామంనుండి తిరిగివస్తుండగా బందిపోట్లు ఎదురయ్యారు. అతనిపై దాడిచేసి సర్వము దోచుకున్నారు. చివరకు తన వద్దనున్న చక్కెరమూటలో ధనమున్నదని భావించి బందిపోట్లు కత్తులతో తిరగబడ్డారు. కాశీరాం తనకత్తితో ఇద్దరు బందిపోట్లను చంపాడు. మూడవవాడు గొడ్డలితో కాశీరాంనుకొట్టి పారిపోయాడు.

కాశీరాం రక్తపుమడుగులోదొర్లుతూ బాబాను స్మరిస్తూ స్పృహ తప్పాడు. ఆ సమయమందు షిరిడీలోనున్న బాబా ఆ ప్రక్కకు తిరిగి, కోపంతో తిట్టడం అరవడం చేసారు. భక్తుల రక్షణ కొరకే ఈ చర్యలు బాబావారు చేస్తున్నారని భక్తులు భావించారు.

కాశీరాం కాసేపటికి నిద్రనుండి లేచిన వానిలా లేచి ఆరోగ్యవంతునిగా షిరిడీచేరాడు. ఎక్కడున్నా, ఎట్టి పరిస్థితులలోనున్న ఆయనే కాపాడు సర్వజ్ఞుడు ఆయనశక్తి అనంతం, సర్వశక్తి సంపన్నుడు బందిపోట్లును ఎదిరించినందుకు కాశీరాంకు ప్రభుత్వము వారు ఒక కత్తిని బహూకరించారు.

ద్వారకామాయి :

శ్రీ సాయిబాబా షిరిడీవచ్చిన తరువాత మసీదులోనే నివశించేవారు. తరువాత ఆ మసీదుకే "ద్వారకామాయి" అని పేరుపెట్టారు. బాబా ఒకరోజు ద్వారకామాయిలోను, ఒకరోజు చావడిలోను నిదురించేవారు. ద్వారకామాయిలో నిదురించురోజు మహల్సాపతి వచ్చి బాబాతో మాట్లాడుతూ అక్కడే ఇద్దరు నిదురించేవారు. బాబా మహల్సాపతి శ్రీకృష్ణ కుచేలునిలా అతి సన్నిహితంగా మెలిగేవారు. బాబా నిర్యాణంతరము కూడ మహల్సాపతి రోజువిడచి రోజు ద్వారాకామాయిలో నిదురించేవాడు. మహల్సాపతి నిరుపేదయైనా నిరుపమాన భక్తిభావము బాబాపై చూపేవాడు.

బాబా రోగులకు ఉచితంగా వైద్యం చేసేవారు. అవసరమయిన వారికి తగుసపర్యలు కూడా చేసేవారు. కొంత కాలానికి మందు లిచ్చుట మానివేసి ధునినుండి తీసిన విభూతిని రోగులకు ఇచ్చేవారు. ఆ ధుని అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ నిరంతరం వెలుగుతూనే యుంది. ఒకసారి కాకాసాహెబ్ దీక్షిత్‌తో నేను మందులిచ్చుట మానివేసి 'హరి హరి' అనడం మొదలుపెట్టాను, హరి హరి అంటుంటే నిజంగానే 'హరి' కనుపించాడు అని చెప్పారు బాబా.

గోపాలరావు గుండు అనునాతడు కోపర్గాం సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా పనిచేయుచున్నాడు. అతనికి ముగ్గురు భార్యలు అయినా సంతానము కలుగలేదు. షిరిడీవచ్చి సాయిబాబాను దర్శించి ప్రార్థించగా బాబాఅనుగ్రహంతో కుమారుడు పుట్టాడు. పరమానంద భరితుడయ్యాడు. బాబాపై భక్తిభావంపెరిగింది. ఒకానొక సమ యంలో శిధిలావస్థలోనున్న మసీదును పునరుద్ధరించాలన్న సంక ల్పంతో క్రిందపరచుటకు కట్టుబడి రాళ్ళు తెప్పించాడు. కాని బాబా మసీదు మరమ్మత్తులు చేయుటకు అనుమతినివ్వలేదు. ఆ కారణాన షిరిడీలోనున్న శనిమొదలైన ఇతరదేవాలయాలను పునరుద్ధరించారు. ఆయన అంతర్గతమైన ఆలోచన అంత సులువుగా అర్థముకాదు.

శిధిలావస్థలోనున్న అన్ని దేవాలయాలు పునరుద్ధరింప బడాలన్నదే ఆయన సంకల్పం.

వేపచెట్టు సమాధి

శ్రీసాయి షిరిడీవచ్చిన మొదటిరోజుల్లో ఒకవేపచెట్టు క్రింద కూర్చొని ధ్యానంచేసుకొనేవారు. ఆవేప చెట్టుక్రింద ఒక మహాత్ముని తుర్బతు (సమాధి) ఉన్నట్లు చెప్పగా త్రవ్వగా, బాబాచెప్పునట్లు సమాధి ఉంది. అదిచూచిన ప్రజల విస్మయులయ్యారు. బాబా కాకాసాహెబ్ దీక్షిత్‌తో ఇది తన పూర్వీకులదని, ప్రతిగురు శుక్రవారాలలో అగరు వత్తులు వెలిగించి నమస్కరిస్తే శుభం కలుగుతుందని చెప్పారు.

ఉత్సవాలు :

శ్రీసాయిబాబా గౌరవార్థం షిరిడీలో ఉరుసు ఉత్సవం చేయాలని గోపాలరావు గుండుకు ఆలోచనవచ్చి తాత్యాపాటిల్‌కు. దాదాకోతేపాటిల్‌ను, మాధవరావు దేశ్‌పాండేకు (శ్యామా) మొదలగు వారికి చెప్పాడు. వారు, గ్రామస్తులందరు అంగీకరించి, చందాలు వసూలు చేయప్రారంభించారు. ఈ ఉత్సవము జరుపుకొనుటకు, కలెక్టరును అనుమతికోరగా అనుమతిలభించలేదు. ఈ విషయమును బాబాకు విన్నవించుకున్నారు. ఆయన ఆశీర్వాదంతో కలెక్టరుగారు మొదటి ఉత్తరువును రద్దుపరచి, ఉత్సవము జరుపుకొనుటకు అనుమతి నిచ్చారు. ఈ ఉత్సవమును బాబావారు, శ్రీరామనవమి రోజున జరుపుకొనమని అనుమతిచ్చారు. ఈ ఉత్సవమును ఇప్పటికి శ్రీరామనవమినాడు యధావిధిగా జరుపబడుచున్నది.

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంధములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

శ్రీరామనవమి ఉత్సవంతోపాటు గురుపూర్ణిమ, గోకులాష్టమి, పండుగలు కూడ అత్యంత వైభవంగా జరుపనారంభించారు. బాబా సమాధి చెందిన పుణ్యతిథి (విజయదశమిమరునాడు) మరునాడు ఉత్సవం జరుపడం మొదలైంది. బాబా ఈ ఉత్సవ నిర్వహణబాధ్యత లను, శ్రీరామనవమి పండుగ బాధ్యతలను దాస్‌గణుమహరాజ్‌కు గురుపూర్ణిమ ఉత్సవాలను నాగపూర్‌వాస్తవ్యుడైన బాపూసాహెబ్ బూటీకి గోకులాష్టమి నిర్వహణబాధ్యతను తాత్యాపాటల్‌కు అప్ప జెప్పారు. యధావిధిగా ఇప్పటికి జరుపబడుతున్నాయి.

కాకాసాహేబ్ దీక్షిత్ : (హరిసీతారాందీక్షితులు)

కాకాసాహెబ్‌దీక్షిత్ అసలుపేరు 'హరిసీతారాం దీక్షితులు' ఈయన న్యాయశాస్త్రపట్టభద్రుడు. అనేకవేదాంత శాస్త్రాలను వల్లె వేసిన దిట్ట. సదాచారసంపన్నుడైన బ్రాహ్మణుడు. అతని చిరకాల మిత్రుడైన నానాసాహెబ్ చందోర్కర్ లోనావాలాలో చాలాకాలం తరు వాత కలిశాడు. పరస్పరం వారిద్దరు అన్నివిషయాలు మాట్లాడు కున్నారు. మాటల మధ్యలో దీక్షిత్ లండనులో నేను రైలుఎక్కుతున్న ప్పుడు కాలుజారి కాలుకి దెబ్బతగిలింది. ఎన్నోవైద్యాలుచేయించాను కాని ఫలితం కనిపించలేదు. కుంటివాడినయ్యాను అని తన స్నేహితు నితో చెప్పాడు.

నానాసాహెబ్ చందోర్కర్ బాబా భక్తుడు. సర్వం అతడేనని నమ్మి పూజించే బాబా అనుచర భక్తుడు. అతడు దీక్షిత్‌తో నీవు మా

గురువు గారివద్దకువస్తే నీకుంటితనం పోతుంది. నీకుమేలు జరుగుతుందని సలహాఇచ్చాడు. మరియు బాబా మహిమలను అనేకం వివరించాడు. అవి విన్న దీక్షిత్‌కు బాబాపై భక్తిభావమేర్ప డింది. షిరిడీ రావాలని అహమ్మద్‌నగర్ వచ్చాడు. అక్కడనుండి తోడు ఎవరయినా ఉంటే బాగుండునని తలంచాడు. ఆ సమయంలో ఎవరో పంపినట్లు షిరిడీనుండి శ్యామావచ్చాడు. అతనితో కలసి దీక్షిత్ షిరిడీ చేరాడు. బాబాపాదాలకు నమస్కరించాడు దేవా! ఈ శరీరము నశ్వరమని తెలుసు. దానిపై నాకు భ్రాంతిలేదు. నా కుంటి తనము పోగొట్టమని నేనుకోరుటలేదు. చంచలమైన ఈ మనసుకుంటి తనాన్ని పోగొట్టి చిత్తశుద్ధిని కలిగించి మోక్షమార్గము చూపమని కోరు కున్నాడు. సాయి వెంటనే అతనిని ఆశీర్వదించి నీ కొరకే ఎదురు చూస్తున్నాను. త్వరగా వచ్చుటకొరకే నేను శ్యామాను నీవద్దకు పంపాను అన్నారు. ఆ మాటలువిని దీక్షిత్ కనులు చెమ్మగిల్లాయి. బాబాపై అపారమయిన భక్తిభావం పెరిగింది. తన జన్మచరితార్థ మైనదని తలుస్తూ మరొకసారి బాబా పాదాలను కండ్లకు అద్దు కున్నాడు.

ఒకరోజు ఎవరో చావసిద్ధముగానున్న మేకను మసీదుకు తెచ్చారు. బాబా భక్తుల గురుభక్తి పరీక్షించాలని మొదట బడేబాబాను పిలచి మేకను చంపమన్నాడు. దాన్నెందుకు చంపటం అని బడేబాబా సందేహాన్ని వెలిబుచ్చాడు. తరువాత శ్యామాతో చెప్పారు. అతడు

కత్తికొరకు వెళ్లాడు. మదిలో ఈ పాపపుపని మనకెందుకని సంశ యించాడు. శ్యామా రాకపోయేసరికి దూరానవున్న కాకాసాహెబ్ దీక్షిత్‌ను బాబాపిలచి ఆ మేకను చంపమన్నారు. కాకాసరేనంటూ వెళ్ళి కత్తి తెచ్చి చంపటానికి సిద్ధమయి పంచపైకికట్టి కత్తిని పైకెత్తి గొంతుపై వేయసిద్ధమయినాడు. వెంటనే బాబా ఆపవయ్యా! ఆపు బ్రాహ్మణుడవైయుండి అంత నిర్దాక్షిణ్యాంగా మేకను చంపసిద్ధపడ్డావు అన్నారు. అంతే కత్తి కిందపడేసి బాబా మీ పలుకులే మాకు వేదం, ధర్మం, ధర్మాధర్మ విచక్షణతో మాకు పనిలేదు? మా మనసును మీ పాదాలయందు లగ్నంచేసి మీరూపాన్ని మనసున నిల్పి మీ నామాన్ని నిరంతరం ధ్యానిస్తూ, మీ ఆజ్ఞను తు.చా తప్పకుండా ఆచరించడమే మా కర్తవ్యం. విద్యుక్తధర్మం అన్నాడు. అతని గురుభక్తికి విశ్వాసానికి చలించి దీక్షిత్‌ను కౌగలించుకొని ఆశీర్వదించాడు.

దీక్షిత్ షిరిడీవచ్చిన సంవత్సరంలోనే 1910డిశంబరులో సాయి అనుమతితో దీక్షిత్ వాడాకు శంకుస్థాపనచేశారు. 1911లో వాడ పూర్తయింది. షిరిడీవచ్చు భక్తులకు వుండుటకు సౌకర్యం మెరుగ యింది ఈయన మధ్యపరగణాలోని "భాండ్వా"గ్రామమున వడనగర బ్రాహ్మణ కుటుంబమున 1864సం॥ జన్మించాడు. నాగపూర్‌లో మెట్రిక్ చదివి, బొంబాయిలో 1883వ సం॥ పట్టభద్రుడయ్యాడు. తరువాత న్యాయవాదుల కంపెనీ స్థాపించాడు. 1909వరకు బాబా ఎవరో తెలియదు. అతని నిశ్చల భక్తికి బాబా సంతసించి నిన్ను

విమానములో శాశ్వతానందపథానికి చేరుస్తానని అభయమిచ్చారు. అట్లే 1926వ సం॥లో ఈ కర్మభూమినివదలి బ్రహ్మైక్యమయిన ధన్యజీవి.

సాఠేవాడ నిర్మాణం :

1904 వ సం॥ ఏప్రియల్ నెలలో అహమ్మద్ నగర్‌లో డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్న హరివినాయక్ సాఠే ఆఫీసు పనిమీద కోపర్గాం వెళ్లాడు. కోపర్గాంలో మమల్తదారుగా పనిచేస్తున్న శ్రీభార్యా. శ్రీసాయి మహిమలను గురించి చెప్పగా అదివిన్న సాఠే ఆతనితో షిరిడీవెళ్లాడు. అతనికి సంతానంలేదు భార్యమరణించింది. బంధువులందరు ద్వితీయ వివాహం చేసుకొమ్మని బలవంతపెట్టారు కాని అతనికి ఇష్టములేదు. బాబా దర్శనమయిన తరువాత ఆయనపైనున్న గురు భావముతో బాబా అనుజ్ఞఇస్తే చేసుకుంటాను అన్నాడు. వెంటనే దాదాకేల్కర్ తనకుమార్తెను బాబా అనుజ్ఞతో సాఠేకు ఇవ్వ నిశ్చ యించి వివాహం జరిపించాడు. వారు బాబాదర్శనానికిరాగా ఆమె నుదుట తిలకముపెట్టి చెంగునపుచ్చకాయకట్టి ఆశీర్వదించారు. సంతానం కలిగింది. ఆ రోజులలో షిరిడీచ్చిన భక్తులకు బసచేయు టకు ఎలాంటి వసతులులేవు. సాఠే బాబా అనుజ్ఞతో, మొదట బాబా తపస్సుచేసుకున్న వేపచెట్టు, చుట్టూనున్న స్థలాన్నికొని 1908వ సం॥లో అక్కడ ఒక వాడాను కట్టించారు. దానికి సాఠేవాడ అని అయింది. మరల 1911వ సం॥లో కాకాసాహెబ్ దీక్షిత్‌ద్వారా

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు,వైద్య, మంత్రశాస్త్రాది గ్రంధములకు మోహన్‌పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమండ్రి.

ఇంకొకవాడను కట్టించారు. తదుపరి. 1915వ సం॥లో నాగపూర్ వాస్తవ్యుడైన బాపూసాహెబ్ బూటీ అనునాతడు, బాబా అనుజ్ఞతో ఒకపెద్ద రాతిభవనాన్ని లక్షరూపాయల ఖర్చుతో నిర్మించాడు. ఈ భవనమే సాయి సమాధిమందిరమయింది.

సాఠేవాడ నిర్మాణం తరువాత షిరిడీ ఒక సంస్థానంగా రూపు దిద్దుకుంది. శ్రీ సాయిబాబా చావడికివెళ్ళేటప్పుడు బాజాభజంత్రీలతో, మృదంగవాయిద్యాలతో జెండాలతో, ఛత్రచామరాలతో పల్లకి ఊరేగింపుసాగేది. ఒక ఐదు నిముషాలు చావడిముందు నిలచి బాబా ఆకాశంవైపు చూస్తూ కుడిచేతితో సంజ్ఞలు చేసిన తరువాత ఊరేగింపు సాగి చావడిలోకి చేరేది. ఆ సమయాన భక్తులందరు చూచి దివ్యానుభూతిని పొంది ఆనందంతో ఉప్పొంగి పోయేవారు. ఆ దివ్యానుభూతిదొరకడం చాలా అరుదు.

సుందరీ బాయి క్షీరసాగర్ అనబడే రాధాకృష్ణ ఆయీకి, షిరిడీ సంస్థాన ఆవిర్భావ ఘనత ఆమెకే దక్కింది. ఆమెచావడిలో నేలపై మొసాయిక్ రాళ్లుపరిపించింది. అద్దాలు ఫోటోలతో అలంకరింపజేసింది. సంస్థానానికి కావలసిన రకరకాల వస్తువులను భక్తులవద్ద నుండి సేకరించి సమకూర్చింది. సంస్థానాన్ని బహుశోభాయమానంగా అన్నిహంగులతో తీర్చిదిద్దింది. ఆమె 8.9 సం॥కాలం అవిరళ కృషిసల్పి సంస్థానాన్ని అన్నివిధాల అభివృద్ధిపరచింది. ఆమె

ప్రోత్సాహంతోనే చావడిలో శేజ్‌హారతి, కాకడహారతులు ప్రారంభింపబడ్డాయి. ఆమె అకాల మరణం షిరిడీ సంస్థానానికి తీరనిలోటు యింది.

రాధాకృష్ణ ఆయి 1907వ సం॥లో షిరిడీవచ్చింది. బాబాను మధురమైన భక్తి భావంతో సేవించింది. తనవద్ద ధనము లేకపోయినా భక్తులవద్దనుండి సేకరించి, బాబాకు కావలసిన చీని, చీనాంబరాలను సమకూర్చింది. 1916వ సం॥లో తన 35వ ఏట షిరిడీలో సాయి సమక్షంలో మరణించింది.

శ్రీసాయి నిర్యాణం :

లోకోద్ధరణ కొరకు అవతరించిన మహాపురుషులు. లోకంలో మానవ రూపాన్ని అవతరించి తన అవతార కార్యసమాప్తి కాగానే అవ్యక్తంలోకి పోతారు. ఇదే అవతారపురుషుల జీవితరహస్యం. వారు భౌతికంగా దేహదారులైనా జననమరణాల కతీతులు. జనన మరణాలు వారి అధీనం వారి ఇచ్ఛానుసారం జరుపుకుంటారు. కర్మ, అకర్మలు వారి కంటవు. అహంకార రహితులు, నిష్కామ కర్మ యోగులు. అట్టి అవతార పురుషుడే శ్రీసద్గురు సాయినాధుడు.

హిందూ, మహమ్మదీయ మతాలను ఒకవేదికపై నిలిపి ఒకే చావడిలో ఒకేదినాన ఇరుమతములవారు అన్యోన్య సోదరభావంతో, వారి వారి ఆచారాలకు అనుగుణంగా, జరిపించి సర్వమత సిద్ధాం

తాన్ని ఆచరణరూపంలో నిరూపించిన సాదుసత్తముడు. సంసా రుల కవసరమయిన అతిక్లిష్టమైన వేదాంత విషయాలను అతిసులు వైన సంఘటనలద్వారా విశదపరచిన వేదాంత వేత్త.

తన అవతార సమాప్తిచేసి, భౌతిక శరీరాన్ని మరుగున పరచ నిశ్చయించుకొని సూచనప్రాయంగా 1916వ సం॥లో తన సీమోల్లం ఘనను తెలియజేశారు. 1918 సెప్టెంబరు 28వ తేదీన బాబాకు తీవ్రంగా చలిజ్వరం వచ్చింది. తాత్యాపాటిల్ కూడా అంతకు ముందు నుండి జ్వరంతో బాధపడుతున్నాడు. బాబా సమాధికి ముందు 14 రోజులనుండి లేవలేక భిక్షకు కూడా వెళ్ళుటలేదు. వఝేనుపిలచి "రామవిజయం" (శ్రీధరస్వామిరచించిన) అనుగ్రం ధాన్ని పారాయణ పదకొండురోజులు చేయించుకొని దక్షిణతాంబూల మిచ్చి పంపినాడు. 1918 విజయదశమి షిరిడీ ప్రజలు ఉత్సాహంగా పండుగ జరుపు కొంటున్నారు. భక్తురాలైన లక్ష్మీబాయిషిండే వచ్చి నమస్కరించగా బాబా అమెకు ఒకసారి 5 మరొకసారి 4 రూ. మొత్తం 9 రూ. ఆమె చేతిలో ఉంచారు ఆమెవాటిని మహాప్రసాదంగా భావించి కళ్ళకద్దుకొని భద్రపరచు కొంది. మధ్యాహ్నహారతి పూర్తయింది. అందరను భోజనాలకు పంపారు. నానాసాహెబ్ నిమోర్కర్, భాగోజీ, బాలాషింపే, బయ్యాజీవంటివారు వెళ్లలేక మసీదు మెట్లపై కూర్చొన్నారు. దశమి ఘడియపోయి ఏకాదశి వచ్చింది. బాబా బయ్యాజీ తొడపై వ్రాలి ప్రాణమువదిలారు.

ఆవార్తతో వాతావరణమంతా విచారసాగరంతో మునిగింది. బాబా శరీరాన్ని ఎక్కడ సమాధిచెయ్యాలో వివాదం ఆరంభమయింది. ఈ వివాదం 36 గంటలు సాగింది. చివరకు బూటీ నిర్మించిన రాతిమేడలో బాబా పార్థివశరీరాన్ని సమాధిచేశారు. బాబాసాహెబ్ బూటీ ఉపాసనీ మహారాజ్ అంత్యక్రియలు జరిపారు. బాబా తన ఇచ్ఛానుసారం తన భౌతికదేహాన్ని మరుగుపరచారు.

శ్రీ సాయి స్వరూపాన్ని మనసున నిల్పి వారి నామాన్ని జపిస్తే సద్గురుచరణాలు దొరకుతాయి "మాయ" మీదరిచేరదు. మోక్ష మార్గం దొరుకుతుంది. నిశ్చింతగా నీ జీవితం గడుస్తుంది. శ్రీసాయి అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు సర్వజనుల సంరక్షిస్తునే యున్నారు. నమ్మి నిత్య సత్యము గ్రహించు.

ఓం శాంతి – శుభమస్తు.

ఇతర సాధువులు

బాబా ప్రథమంగా షిరిడీ వచ్చినపుడు అక్కడ దేవీదాస్ అనే సాధువు ఉండేవాడు. అతనివద్దకు అనేకమంది సాధువులు వచ్చి మాట్లాడి వెళుతుండేవారు. దక్షిణ ప్రాంతములోనున్న రామేశ్వరం, పండరీపురం క్షేత్రాలకు వెళ్ళేమార్గం షిరిడీగ్రామానికి దగ్గరలో నుండుటచే ఆ మార్గానవెళ్ళే సాధు, సత్‌పురుషులు, షిరిడీలో ఆగి, వారి పాదస్పర్శతో ఆ ప్రాంతమును పవిత్రపరచి, వెళ్ళేవారు, అలావచ్చిన వారిలో "జానకీదాస్" అనే గొప్ప సాధువు షిరిడీలో చాలాకాలం

నివసించాడు. బాబాతో తరచు కలిసేవాడు. తదుపరి సుప్రసిద్ధుడైన గంగఘీర్‌బాబా, షిరిడీవచ్చినపుడు, బాబా రెండు చేతులతో రెండు మట్టికుండలనిండా నీరు తీసుకువెళుతుండగా ఆ పరిపూర్ణమైన మూర్తిని చూచి, ఈయన ఎప్పుడు ఇక్కడకు వచ్చాడు? అని గ్రామస్తులను అడిగాడు. "ఇది ఒక ఆణిముత్యమని, షిరిడీగ్రామ ప్రజలు ధన్యులని ఇతని విలువ అమూల్యము అన్నారు. తదుపరి వారిద్దరు కలసి మెలసి తిరిగేవారు.

ఆనందనాథ్ మహరాజ్ ప్రసిద్ధ అక్కల్‌కోట స్వామి శిష్యుడు. ఈయన యవలాగ్రామనివాసి. ఆయనను చూచుటకు మాధవరావు దేశ్‌పాండే భాగచంద్ మార్వాడి మొదలయినవారు వచ్చారు. వారిని దర్శించుకొని తిరిగి షిరిడీవెళ్ళినపుడు వారితో కలసి ఆనందమహరాజ్ షిరిడీవెళ్లారు. అక్కడ బాబాను దర్శించగనే "ఈయనొక అమూల్యరత్నం, పేడకుప్ప మీదున్నా ప్రత్యక్షంగా కనుపించే జాతిరత్నం అని ఆ గ్రామ ప్రజలతో అన్నారు.ఆనాటికి బాబా విలువ ఎవరకు తెలియదు.

దివ్యపురుషుల మహిమలు అట్టిదివ్యపురుషుల అర్థమవుతాయి.

దీపాలు :

బాబా అప్పటిలో చినిగిపోయిన బట్టలు ధరించి, ఎక్కడపడితే అక్కడ తిరుగుతూ, అక్కడే కూర్చుంటూ, అక్కడే నిద్రిస్తూ, ఒక్కో

సారి కోపోద్రేకుడై అరుస్తూ ఒక్కసారి ప్రశాంతంగా, ఉన్మాదిగా తిరుగుతూ, విశ్వాన్ని వీక్షిస్తూ తిరిగేవాడని కాకాసాహెబ్ దీక్షిత్ వ్రాశాడు.

